కోటికొక్కడు

— విజయలక్ష్మి

ఆస్పత్రిలో ఉండగా యింటి నుండి ఫోన్ వచ్చింది. ఎంత మంది పేషెంట్స్ మధ్య బిజీగా ఉన్నా, అరవింద ఫోన్ నేనే అందుకోవా లన్నది అరవింద ఆజ్ఞ. ఆ సుగ్రీవాజ్ఞని దాటడం నా జన్మకి నాకో చాతకాని పని. ఫోన్‌లో అరవింద గొంతు చాలా చిలిపిగా ఉంది.

"ఏమండోయ్ శ్రీవారూ ఒక చిన్న మాట ..."

"ఏమిటో అది..."

"మా అమ్మ, చెల్లెలు సునీత, తమ్ముడు సుధీర్ వస్తున్నారు యిప్పుడే టెలిగ్రాం వచ్చింది అంచేత మీరు సాయంత్రం డ్యూటీ మీ ఫ్రెండ్‌కి అప్పచెప్పి యింటికి వేగం వస్తే బజారుకి వెళ్ళాలి డ్రెస్సింగ్ టేబిల్, డైనింగ్ టేబిల్ కొనాలి యిప్పుడు యీ చెక్కటేబిల్ బాగులేదు టి. వి కొనాలి మా తమ్ముడుకు టి వి. లేకపోతే ఒక్కక్షణం గడవదు యింకా మా అమ్మకి అసలే వాతపట్టు. ఫోమ్‌బెడ్ ఒకటి కొనాలి, యింకా " గుర్తు చేసుకొంటున్నట్టు ఒక్కక్షణం ఆగింది 'ఆఁ అన్నట్టు '

"ప్లీజ్ అర్వూ . ఇప్పుడు వీటన్నిటికీ డబ్బు "

"నాకు తెలుసు . మీరలా అంటారని అందుకే ఆ ఏర్పాటు నేను చేశాను.. నా పలక సర్లు మిసెస్ మెహతాగారింట్లో పెట్టుకుని ఆరువేలు యిస్తానన్నారు మనం తాపీగా నెల నెలా డబ్బు కట్టి అవి విడిపించుకోవచ్చు "

"కాని యింత డబ్బు ఖర్చు ఇప్పుడు అనవసరమేమో అరూ . నాలుగురోజులుండి వెళ్లిపోయేవాళ్ల ముందు గొప్పకోసం ఎన్నని కొనగలం ? రేపు మా ఫారిన్‌లో ఉన్న చిన్నాన్న వస్తున్నారని వీడియో కొనమంటావు ఖర్చులు మన తాహతుని చూసి పెట్టుకోవాలి "

నేను ఫోన్ పెట్టేశాను

పెళ్లయిన యీ ఆరేళ్లలో అరుంధతి ముందు నేను యింత నిష్కర్షగా మాట్లాడడం యిదే మొదటిసారి మాది లవ్ మేరేజ్ అరవింద అరవిరిసిన గులాబీ పువ్వులా అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. ఆ సోగ కళ్లలోని ఆకర్షణే నన్ను యీ ప్రపంచంలో నాకున్న ఒకేఒక ఆత్మబంధువైన నాన్న ప్రమేయం లేకుండా పెళ్లి చేసుకునేలా చేసింది నిజం చెప్పాలంటే మా పెళ్లి అరూ వాళ్లింట్లో కూడా యిష్టంలేదు ఆ సిటీలో పేరుమోసిన బిజినెస్ మాగ్నెట్ అయిన రా మ నా థ ం గా రి పె ద్ద కూ తు రై న అరవింద ఏడు మల్లెపూల ఎత్తు గా రంగా పె రి గి ం ది నాలాంటి ప ది మ ం ది ఎమ్ బి బి. ఎస్ గాళ్లని క్షణాలమీద కొనగల సోమ్మతు ఆయనకుంది ఆ ఒక్క ఎమ్ బి బి.ఎస్ డిగ్రీ తప్ప యింకేం లేని నాలాటి పేదవాడికిచ్చి తన కూతుర్ని చెయ్యడానికి ఆయన సుతరామూ యిష్టపడలేదు

అరవింద నాలో ఏం చూసి మనసు పారేసుకుందో ? నాకు నేటికీ ఎప్పటికీ అర్థం కాని ప్రశ్న అది అందరినీ ఎలా పెళ్లికి ఒప్పించిందో అది ఒక రహస్యం రామనాథంగారు నన్ను పిలిపించి పెళ్లి మాటలు మాట్లాడారు అతను మా కుటుంబం గురించి, ఆస్థిపాస్థుల గురించి అడుగుతూంటే ఉన్న పదెకరాల పొలం నా చదువుకి కరిగిపోగా జీర్ణావస్థలో ఉన్న ఒక చిన్న పెంకుటిల్లు, నా మీదే ఆశలు పెట్టుకుని, నా చల్లని నీడలో, కోడలు, మనుమల మధ్య తన జీవితం నిశ్చితంగా వెళ్లిపోతుందని ఆశగా ఎదురుచూసే ముసలి తండ్రి తప్ప యింకే ఆస్థిపాస్థులు లేవని చెప్తున్నప్పుడు నేనెంతో యిన్సల్ట్ ఫీలయ్యాను

అరవింద తల్లి నా వైపు ఏహ్యంగా పురుగుని చూసినట్టు చీదరింపుగా చూసింది నేను కావాలనే పెళ్లికి రెండురోజులు ముందుగా తనకి చెప్పకుండా పెళ్లి చేసుకుంటున్నందుకు క్షమించమనీ, వైముంటే రామాపురం వచ్చి తనని తీసుకుని వచ్చేవాణ్ణనీ రాసి శుభలేఖ జతపరిచి పోస్ట్ చేసేశాను నాన్నగారు పెళ్లికి రాకుండా ఉంటే బాగుండుననే కోరిక నా అంతరాంతరాల్లో ఉండబట్టే అలా చెయ్యగలిగా నని యిప్పుడనిపిస్తుంది నాకెందుకో నాన్నగారు యీ ఖరీదైన మనుష్యుల మధ్య ఒక్కక్షణం కూడా యిమడలేరనిపించింది నాకు పెళ్లయింది ఆరేళ్లు గడిచాయి యిద్దరు పిల్లలుపుట్టారు. నేను ఏ కొద్దిసార్లో తప్ప మా అత్తవారింటికి వెళ్లలేదు

నా ఉత్తరానికి నాన్నగారు వెంటనే జవాబు రాశారు తన పెద్దరికాన్ని కించపరచి, తన ప్రమేయం లేకుండా పెళ్ళి చేసుకున్న నన్ను పల్లెత్తిమాట అనలేదు నేనేదో ఉద్ధరిస్తానని ఉన్న ఆస్థినంతా కరిగించి నాకు చదువు చెప్పించినా, నాన్న రానిదే నేను పెళ్లి చేసుకోనని ఖండితంగా చెప్పలేని నా బలహీనతని దూషించ లేదు నా వైవాహిక జీవితం ఆనందమయంగా ఉండాలని ఆశీర్వదిస్తూ అందులోనే, అరవిందకి కూడా 'అమ్మా నీకు దయగలిగి నప్పుడు యీ ముసలి మామగారిని చూడడానికి రామ్మా' అని రాసేరు మా పాలేరు చేత ఆ ఉత్తరం మా అమ్మది పొళ్లచామంతి పువ్వు కోడలికి యిమ్మని పంపించారు.

చదివే వారికి; రాసే వారికి
మనవి!
ప్రతి ఉగాదికి
= ఆంధ్రపత్రిక =
సంవత్సరాది సంచిక
వెలువడుతూ ఉంటుంది!
ఈ సంవత్సరం కూడా ఉగాదికి
ప్రత్యేకంగా సంవత్సరాది సంచిక
వెలువడుతుంది!
అయితే, ఈ ప్రత్యేక సంచిక
ఆంధ్రసచిత్ర వారపత్రిక
అనుబంధంగా వెలువడుతుంది!
వివరాల కోసం ఎదురు చూడండి!
తెలుగు పాఠక లోకాన్ని
అన్ని విధాలుగానూ రంజింప చేసే
ఆంధ్రసచిత్ర వారపత్రిక
ఉగాది ప్రత్యేక సంచిక కోసం
ఎదురు చూడండి!

కోటికొక్కడు

నేను సంబరంగా అది పట్టుకు వెళ్లి అరవిందకి ఇస్తే అరవింద ఆ ఉత్తరాన్ని చదవనైనా చదవకుండా నిర్లక్ష్యంగా పక్కనే పడేసింది చామంతిపువ్వు చూసి పెదవి విరుస్తూ 'ప్ ఓల్డ్ మోడల్' అంది నిరాసక్తిగా ఎన్నో సార్లు అరవిందని రామాపురం తీసుకు వెళ్లాలని అనుకున్నాను గానీ ఆ ఊరు పేరు వింటూనే అరవింద కంపరంగా భుజాలెగుర వేసేది అరవిందకీ, నాకూ అగాధమంత దూరం

అరవింద పై మెట్టు మీద ఉంది నేను కిందన ఉన్నాను భార్య భర్త ఉన్న చోటికి నడిచి రావడం యీ దేశాచారం. కాని నేను కింద నుండి పైమెట్టెక్కి అరవిందని చేరుకోవాలన్నది అరవింద ఆశయం గెలుపు అరవిందకే దక్కింది ఫలితంగా డాక్టర్‌గారు డబ్బు ఖరాఖండీ మనిషన్న పేరూ, ఊళ్లో అప్పులూ నాకు దక్కాయి పెళ్లయిన యిన్నాళ్లకి మా అత్తగారు వాళ్లు వస్తున్నారు వాళ్ల ముందు తను అష్టైశ్వర్యాలతో తులతూగుతున్నానని ప్రదర్శించుకోవాలని అరవింద తాపత్రయం

రిక్షాలో నుండి దిగి పరధ్యానంగా మెట్టెక్కిన నేను వరండాలో ఒక మూల గోడకి చారబడి కూర్చుని మోకాళ్ళమీద తల ఆనించుకుని కునికిపాట్లు పడుతున్న నాన్నగారిని చూసి షాక్ తగిలినట్టు ఆగిపోయాను నాన్నగారు కట్టుకున్న బట్టలు మాసిపోయాయి అసలే లోతైన కళ్లు యింకా లోతుకిపోయి కళ్ల చుట్టూ నల్లని వలయాలు ఏర్పడ్డాయి కళ్లజోడు ఒకవైపు విరిగిపోయి, మీతోపాటు నేనూ ముసలిదాన్ని అయ్యాను అంటున్నట్టు అనిపిస్తోంది దాన్ని ఆయన దారంతో కట్టి ఉంచారు పక్కనే గోనె మూట, తెగిపోయిన హవాయ్ చెప్పులూ ఉన్నాయి ఏటవాలుగా ఎండ పడుతూండడం వల్ల నాన్నగారి చొక్కా అంతా చెమటతో తడిసి పోయింది మోచేతుల దగ్గిర చర్మం కిందికి వేళ్లాడుతోంది

అస్థిపంజరానికి చర్మం సాగదీసినట్టున్న ఆయన నేడో రేపో నేలరాలబోయే పండిన పండులా ఉన్నారు ఆయనని ఆ పరిస్థితిలో చూసిన నా మనసు ఒక్కక్షణం ద్రవించి పోయింది వంగి యోచేతిమీద తట్టి "నాన్నగారూ" అని పిల్చాను నాన్నగారు ఉలిక్కిపడి కళ్లు తెరిచి "నానీ" అన్నారు ఆ కళ్లలో అంతులేని ప్రేమ సముద్రాలు పొంగుతున్నాయి ఎన్నాళ్లకో నన్ను చూశానన్న ఆనందాతిరేకం కన్నీళ్ల రూపంలో బయటికి తన్నుకొచ్చింది

"రండి" అంటూ పక్కనున్న గోనెమూట తీసి పట్టుకుని వెళ్లి తలుపు తట్టాను తలుపు తెరుచుకుంది నా చేతిలో గోనె మూటనీ, తెగిపోయిన హవాయ్ చెప్పులు చేత్తో పట్టుకుని, మోకాలి మీదికి ఎగ్గట్టి ఉన్న మాసిన పంచెతో

నించుని ఉన్న నాన్నగారినీ చూసి అరవింద కళ్లు ఆశ్చర్యంతో పెద్దవైనాయి

''రెండు గంటల నించీ కూర్చుని ఉన్నాడు యితనెవరు ?'' అంది

''అరూ మా నాన్నగారు'' అన్నాను మందలిస్తున్నట్టుగా అరుంధతి కళ్లలో ఆశ్చర్యం బదులు అసహ్యం చోటు చేసుకుంది నమస్కారం పెట్టి మర్యాదకైనా లోపలికి రమ్మంటుందను కొన్న అరుంధతి గిరుక్కున వెనక్కి తిరిగి లోపలికి వెళ్లిపోయింది నేను లోపలికి వచ్చాను నాన్నగారు కూడా నా వెనకాలే వచ్చారు గోనె మూట సోఫామీద పెట్టి, కూర్చోండి నాన్నగారూ అన్నాను

''నుయ్యి ఎక్కడుందో చూపించరా నానీ స్నానం చేసి సంధ్య వార్చుకోవాలి'' అన్నారు

''ఒక నిముషం ఉండండి వేడినీళ్లు పెట్టి స్తాను'' అన్నాను

''వద్దురా ఎండకి ఎండి వానకి తడిసిన శరీరమిది చన్నీళ్లు చాలు''అన్నారు నాన్నగారికి బాత్‌రూమ్ చూపించి వంటింట్లో కెళ్లాను నా అడుగుల చప్పుడు విని కూడా అరుంధతి యిటు తిరగలేదు వెనుకగావెళ్లి భుజంమీద చెయ్యి వేశాను

అరుంధతి యిటు తిరిగింది ఆ సోగకళ్లల్లో కోపం తళ తళ లాడుతోంది ''ఎందుకు వచ్చారు మీ నాన్నగారు ?'' అంది

''ప్లీజ్ అరూ ఎందుకంత కోపం ? నాన్న గారికి నేను తప్పు యింకెవరున్నారు ? చూడాలని పించిందేమో !'' అన్నాను అనునయంగా

''అంటె యింక యిది శాశ్వతంగా ఉండే తద్దినం అన్నమాట'' అంది. ''మా అమ్మ వాళ్లు వచ్చేసరికి మాత్రం ఆ పల్లెటూరి అవతారం యిక్కడ ఉండడానికి వీల్లేదు . యింకో రెండు రోజులు పైముంది ఎలా చేస్తారో మీ యిష్టం'' అంది

''అరూ'' అన్నాను దెబ్బతిన్నట్టు

''ఏం మీరు చెప్పలేకపోతే నేను చెప్తాను'' అంది

'' ముందు యింత కాఫీ పెట్టియియ్యి'' అన్నాను. అరుంధతి యిచ్చిన కాఫీ పట్టుకుని నేను వచ్చేసరికి నాన్నగారు పూజ చేస్తున్నారు పిల్లలిద్దరూ ఎదురుగా నించుని కుతూహలంగా చూస్తున్నారు. నేను అక్కడే కూర్చున్నాను పూజ అయ్యాక నాన్నగారు గంట తీసి వాయిం చారు పిల్లలిద్దరికీ పటిక పంచదార ప్రసాదం ముక్కలు యిచ్చారు,

నేను పిల్లలిద్దరినీ పరిచయం చేసి దండం పెట్టించాను నాన్నగారు కాఫీ తాగుతూ ''నానీ యిల్లు బేరం పెట్టేశానురా'' అన్నారు యింతలో వంటింట్లో ధన్‌మని గిన్నె పడ్డ చప్పుడు ఆ చప్పుడు లాగే నాగుండెల్లో బాంబులు పేలు తున్నాయి. యిన్నాళ్లకి రాకరాక వచ్చిన తండ్రిని 'నాన్నా మా అత్తగారు వాళ్లు వస్తారు, వాళ్ల ముందు నిలబడే అర్హత లేదు వెళ్లిపో' అని ఎలా చెప్పను? ఇంతలో సుధీర్ లోపలనుండి పరిగెత్తుకు వచ్చి అమ్మపిలుస్తోంది అన్నాడు నేనులేచివెళ్లాను అర్జెంటుగా తయారవ్వండి మెహతాగారింటికి వెళ్లాలి అంది పిల్లల్ని నాన్నగారికి సాయంగా వదిలేసి వెళ్లాం. మేము వచ్చేసరికి పిల్లలిద్దరూ నాన్నగారి చెరొక తొడమీద కూర్చుని పకపక నవ్వుతున్నారు నాన్నగారు కూడా బోసినోటితో పకపక నవ్వుతున్నారు మమ్మల్ని చూస్తూనే పిల్లలు పరుగెత్తివచ్చి చేతులు పట్టుకుని ఊపుతూ ''డాడీ భలే, గంటల తాతయ్య మంచి కధలు చెప్పి నవ్విస్తాడు మనం తాతయ్యని యిక్కడే ఉంచేసుకుందాం'' అన్నారు

''బాగుంది సంబరం హోంవర్కులు చేశారా లేదా ? చదువుకోమని చెప్పి వెళితే యిదా మీరు చేసిన పని ?'' అంది అరవింద నవ్వుతూ యిటే చూస్తున్న నాన్నగారి మొహం చిన్నబోయింది. మరొక గంట తర్వాత అరవింద భోజనం వడ్డించింది

ఆస్తి!

గతం ''నాస్తి'' అని
వదిలిపెట్టకు,
అది నీ అనుభవాల
''ఆస్తి'' అని తెలుసుకో!

— నగేష్

నాన్నగారికి పీటమీద మరం వేసుకుని కూర్చునితినడం అలవాటు అదే నేను అరవిందతో అంటే నన్ను మింగేలా చూస్తూ ''యిప్పుడు పీటలూ చేటలూ ఎక్కడనించి తేవడం తింటే తినమనండి లేకపోతే నాకు తెలీదు'' అంది మర్నాడు సాయంత్రం నేను ఆస్పత్రి నుండి వచ్చేసరికి పిల్లలిద్దరూ గేటు దగ్గిరికి పరుగెత్తు కొచ్చి ఫిర్యాదు చేస్తున్నట్టుగా ''చూడండి నాన్నగారూ అమ్మ తాతయ్యని అల్లా యింటిలోకి వెళ్లిపొమ్మంది మమ్మల్ని కధలు వినడానికి వెళ్లవద్దంది'' అన్నారు నేను అడుగుతాను పదండి అని అనేంతలో లోపలనుండి అరవింద మాటలు వినవచ్చాయి

''బంధువేమిటండీ, ఎత్తేస్తే ఏడు చెక్కలవుతారు మావారు డాక్టరు కదా ఫ్రీగా చెకప్‌లూ, మందులూ వస్తాయి కదా ? ఏదో బీరకాయపీచు సంబంధం కలుపుకుని వచ్చేస్తూ ఉంటారు '' అది నాన్నగారిని ఉద్దేశించి అన్నట్టు నాకు తెలియనంత మూర్ఖుణ్ణేం కాను. నా మనసు కుత కుత ఉడికిపోతోంది ఆ వచ్చింది మిసెస్ మెహతా

ఆ మరునాడు నేను లేచేసరికి నాన్నగారు లేచి తయారైపోయారు నన్ను చూస్తూనే 'నానీ నేను వెళ్తున్నానురా' అన్నారు పిల్ల లిద్దరి చేతుల్లో చెరొక అయిదు రూపాయలు పెట్టారు నాన్నగారిని ఉండమని గట్టిగా అన లేకపోయిన దౌర్భాగ్యుణ్ణి నాన్నగారు వెళ్లి పోయారు అరవిందలోని చిరాకు మనిషి మాయమై మామూలు అరవింద అయిపోయింది

మరి నాలుగు రోజులనాడు ఎవరో పేషెంట్‌కి ఒంట్లో బాగులేదని ఎవరో ఒక రైల్వే పోర్టర్‌లాంటివాడు పిలవాలనివస్తే వెళ్లాను ఊరికి దూరంగా, రైల్వే లైను అవతల ఒక పూరిగుడెసెలోకి తీసుకువెళ్లాడు చీకటి గుయ్యారంలాంటి ఆ చవుడుగారుతున్న కొంపలో కుక్కిమంచంమీద అచేతనంగా పడుకుని ఉన్న ఆ పేషెంట్‌ని చూడగానే నా కళ్లు బైర్లుకమ్మాయి. అతను నాన్నగారు

ఇతను మీకేమవుతారు ? అన్నాను నన్ను తీసుకువచ్చినతనితో

''ఏమీకారండి ఎందుకూ పనికిరానివాడినని అయిన వాళ్లందరూ తగిలేస్తే చేరదీసి అన్నం పెట్టి నన్నోయింటివాణ్ణిచేశారు ధర్మప్రభువులు ఎక్కడో పట్నంలో ఒక కొడుకున్నాడుట ఈయన చలవవల్లే ఉద్యోగం చేసుకుంటూ బతుకు తున్నాను నాలుగు రోజులమీదట రేల్వేస్టేషన్‌లో కన్పించారు సొమ్మసిల్లిపోయినట్టు పడుంటే తీసుకువచ్చాను అప్పటినుండీ జ్వరం ఎలాగైనా నయంచెయ్యండిబాబూ మీఋణం ఉంచుకోను '' అంటూనే తన చేతినిఉన్న ఉంగరం తీసి నా చేతిలో పెట్టబోయాడు నేను చప్పున చెయ్యి వెనక్కి తీసుకున్నాను నాన్నగారిని పరీక్షచేసి మందులు రాసి నా జేబులోంచి వందరూపాయల నోటుతీసి అతడి చేతిలోపెట్టి 'యింద మందులు, మంచి పళ్లు కొను సాయంత్రాన ఆస్పత్రికి రా మందులు యిస్తాను' అని చెప్పి అక్కడనించి ఎవరో తరుముతున్నంతగా గబగబ బయటికి వచ్చేశాను దూరం నుండి పాట లీలగా విన్పిస్తోంది

''పుట్టినరోజు పండగే అందరికీ, మరి పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికి?''

నిజమే నాలుగు రోజులు ఆదరించిన పుణ్యానికి ఏమీ కాని వ్యక్తిని యింట్లో పెట్టుకుని సేవచేసే అతడి కంటె, నేనెందులో గొప్ప ? కన్నవారి ఋణం తీర్చుకోలేని నాలాంటి వారు నూటికి తొంభై మంది ఉంటే, మా నాన్నని కన్నకొడుకులా ఆదరించిన అలాంటి వ్యక్తి కోటికొక్కడుంటాడేమో! నిజమైన పుత్రుడు అనిపించుకునే అర్హత వారికే ఉంటుంది ★